నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
సోమవారం 13, ఏప్రిల్ 2026 | పేజీలు:4





## డీసీసీ డాక్టర్ సెల్ ఛైర్మన్‌గా డాక్టర్ కిరణ్ నాయక్

# ఏకగ్రీవం

మహబూబాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఓరుగంటి సైదులు)-ఏప్రిల్ 12:

మహబూబాబాద్ జిల్లా డీసీసీ డాక్టర్ సెల్ చెర్మన్‌గా డాక్టర్ కిరణ్ నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా తనకు ఈ ముఖ్యమైన పదవిని అప్పగించి నందుకు ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసన సభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్ర నాయక్, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, మహబూబాబాద్ శాసనసభ్యులు భూక్య మురళి నాయక్, పాలకుర్తి శాసనసభ్యులు మామిడాల యశస్విని రెడ్డి మహబూబాబాద్ డీసీసీ అధ్యక్షురాలు భూక్య ఉమా నాయక్ డాక్టర్ కిరణ్ నాయక్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్ర నాయక్ ని, మహబూబాబాద్ శాసనసభ్యు లు డాక్టర్ భూక్య మురళి నాయక్ ని, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉమా నాయక్ ని మర్యాదపూర్వకంగా కలిసి, తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కేవీఆర్ బేకరీ, రెస్టారెంట్‌ను ప్రారంభించిన

# ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షురాలు

మహబూబాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఓరుగంటి సైదులు)-ఏప్రిల్ 12:



మున్సిపాలిటీ పరిధిలో న్యూ కలెక్టర్ ఆఫీస్ కురవి రోడ్ నూతనంగా ఏర్పాటు చేసుకున్న కె.వి.ఆర్ ఫ్యామిలీ రెస్టారెంట్ బేకరీ & బాంకెట్ హాల్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి, నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మురళి నాయక్, డిసిసి అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్. ఈ సందర్భంగా మురళి నాయక్ మాట్లాడుతూ మహబూబాద్ జిల్లా నూతనంగా ఏర్పడినప్పటి నుంచి చాలా మార్పులు వస్తున్నాయి ఈ సందర్భంగా అన్ని సౌకర్యాలు ఒకే దగ్గర దొరకాలి అని ఉద్దేశంతోని కొత్త ఇంద్రారెడ్డి ఐస్ క్రీమ్ సెంటర్, బిర్యానీ సెంటర్, రెస్టారెంట్, బాంకెట్ హాల్ హాల్, బేకరీ సెంటర్లు ఏర్పాటు చేయడం మానుకోట ప్రజలకు అందుబాటులో ఉంటున్నాయి. ఎమ్మెల్యే మురళి నాయక్, కాంగ్రెస్ పార్టీ డీసీసీ అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్, మాజీ డీసీసీ అధ్యక్షులు భరత్ చంద్ రెడ్డి, వైస్ చైర్మన్ సూర్నపు సోమయ్య, మాజీ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ మార్ననేని వెంకన్న, కౌన్సిలర్స్ చిదిరాల అరుణ గ్యానేశ్వర్, దీలీప్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పద్మం ప్రవీణ్ కుమార్, గుగులోత్ రమేష్, మురళి, శ్రీకాంత్, మహేష్, ఐలయ్య, పాషా, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు.



# వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి

- ప్రమాదంలో గాయపడ్డ జర్నలిస్టును పరామర్శించిన డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్

తొర్రూర్, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఓరుగంటి సైదులు)-ఏప్రిల్ 12:

మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణంలోని సీనియర్ జర్నలిస్టు బిఆర్కె న్యూస్ ప్రతినిధి దురుసోజు వీరాంజనేయులు, ఇటీవలే రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు ఆయనను ఆదివారం తొర్రూరు పట్టణంలో వీరాంజనేయు లు స్వగృహంలో మహబూబాబాద్ జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి పసునూరి రాజేంద్రప్రసాద్, పరమశించి ప్రమాదానికి గల కారణాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మహబూబాబాద్ జిల్లాలో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్, ఎస్పీ డాక్టర్ శబరీష్, గార్లు హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ పెట్టుకోవడం పై ప్రత్యేక చర్యలు తీసుకొని మండల వారీగా కార్యక్రమాలను నిర్వహించి ప్రజల్లో అవగాహన పెంపొందించడం జరుగుతుందని ప్రతి ఒక్కరు బాధ్యత యుతంగా కచ్చితంగా హెల్మెట్ ధరించాలని తెలిపారు, వార్తల సేకరణలో వివిధ ప్రదేశాలకు వెళ్ళు సమయంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు వెళ్లి వచ్చే క్రమంలో టూవీలర్ వాహనదారులు కచ్చితంగా హెల్మెట్ ధరించాలని, కార్లో సీట్ బెల్ట్ పెట్టుకోవాలని, తగిన జాగ్రత్తలు వహించాలని, వేసవి కాలంలో ఆరోగ్య నియమాలు పాటించాలని ఆయన కోరారు. డిపిఆర్ఓ వెంట జర్నలిస్టులు గిరికత్తుల శ్రీనివాస్ గౌడ్, కొండ సతీష్, పోల్ రాజు, బజ్జూరి వాసు, కందికొండ కుమార్, పి.బిక్షపతి తదితరులు ఉన్నారు.



# విద్యుత్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## -కార్మికుల సమ్మెకు మాజీ మంత్రి ఎర్రబెల్లి మద్దతు

తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఒరుగంటి సైదులు ఏప్రిల్ 12

విద్యుత్ కార్మికుల సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు డిమాండ్ చేశారు. విద్యుత్ కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ జేఏసీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మద్దతు తెలిపారు. విద్యుత్ కార్మికుల ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా దయాకర్ రావు మాట్లాడుతూ .... గత కేసీఆర్ ప్రభుత్వ హయంలో విద్యుత్ కార్మికులకు జీఓ నెం 11 తీసుకొచ్చి ఆర్టిజన్లుగా గుర్తించి రెగ్యులర్ జీతాలు ఇచ్చి వారి కుటుంబాలను కెసిఆర్ ఆదుకున్నాడన్నారు. కాంట్రాక్టు వ్యవస్థను తొలగించివారని గుర్తు చేశారు. విద్యుత్ కార్మికుల సహకారంతోనే రాష్ట్రంలో 24 గంటల కరెంటు ఇచ్చి రైతాంగాన్ని కెసిఆర్ ఆదుకున్నాడన్నారు. విద్యా అర్హతల ఆధారంగా



ఆర్టిసన్ ఉద్యోగుల కన్వర్షన్, ఏపీఎస్ఈబీ సర్వీస్ రూల్స్ అమలు, టీజీఎన్పీడీసీఎల్, టీజీఎస్పీడీసీఎల్లో అన్‌మ్యాన్డ్ వర్కర్లను ఆర్టిసన్లుగా విలీనం చేయాలని కోరారు.

అలాగే 2016కు ముందు అర్హతలు కలిగి పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ కార్మికులను ఆర్టిసన్లుగా గుర్తించాలని, పీస్ రేట్ కార్మికులకు జీవో నంబర్ 11 ప్రకారం కనీస వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో సుమారు 24 వేల మంది కాంట్రాక్ట్ పద్ధతిలో ఎన్నో ఏండ్లుగా పని చేస్తున్నారని, వారిని పర్మినెంట్ చేయాలన్నారు. సమ్మె చేస్తున్న కార్మికులు సిపిఐ(ఎంఎల్) న్యూ డెమొక్రసీ జిల్లా కార్యదర్శి ఆలకుంట్ల సాయిలు మద్దతు





తెలిపారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, టీజీఎన్పిడిసిఎల్ కంపెనీ చైర్మన్ ధరావత్ సికిందర్, మహబూబాబాద్ జిల్లా కోకన్వీనర్ మచ్చ సతీష్,డివిజన్ చైర్మన్ పసుపులేటి మధు, బందారపు శీను, నాగరాజు, ఖాజాబీ, సునీల్ కుమార్,జ్యోతి,స్వప్న, చంద్ర ప్రకాష్, సుభాష్, ఉపేందర్, రామకృష్ణ, సందీప్, శ్రీరామ్, నారాయణ, రవి, నవీన్, భూపాల్, ఎలా గౌడ్, అనుమ్య,విద్యుత్ శాఖ ఉద్యోగులు,బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పోచమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన ప్రత్యేక పూజలో పాల్గొన్న సంకిరెడ్డి

కల్వకుర్తి నేటి ఫోకస్ న్యూస్ ఏప్రిల్ 12:

కల్వకుర్తి మండల పరిధిలోని తర్నికల్ గ్రామంలో శ్రీ పోచమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం పోచమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సి ఓ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి హాజరై అమ్మవారి పూజలో పాల్గొని దర్శనం చేసుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోచమ్మ తల్లి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆయన కోరారు. విగ్రహ ప్రతిష్ఠాపనలో పాల్గొన్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు రాజు, ఆంజనేయులు, శ్రీశైలం, రమేశ్, సురేశ్, కృష్ణయ్య, పరశరాములు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో ఉజ్వల విద్యార్థుల ర్యాంకుల ప్రభంజనం





నేటి ఫోకస్ న్యూస్ : బామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ ఏప్రిల్ 12

ఆదివారం విడుదలైన ఇంటర్ ఫలితాల్లో సదాశివపేట పట్టణంలోని ఉజ్వల జూనియర్ కళాశాల విద్యార్థులు ర్యాంకుల ప్రభంజనం సృష్టించారు జూనియర్ ఎంపీసీ లో దీ.అరవింద్ 463 మార్కులతో జప్త.సంగమేశ్వర్ రెడ్డి 463 మార్కులతో పట్టణంలో మొదటి ర్యాంకును సాధించారు. జూనియర్ బైపీసీ లో వీణ. ఫిరోజ్ 484 మార్కులతో పట్టణంలో మొదటి ర్యాంకును సాధించాడు. సీనియర్ ఎంపీసీ లో వీ.హరిప్రసాద్ 984 మార్కులతో టౌన్ సెకండ్ ర్యాంకు సాధించాడు. సీనియర్ బైపీసీ లో అఫ్రా బేగం 975 మార్కులతో టౌన్ సెకండ్ ర్యాంకును సాధించింది సీనియర్ సీఈసీలో 956 మార్కులతో తన్వీర్ బేగం టౌన్ సెకండ్ ర్యాంకును సాధించింది ఈ సందర్భంగా ఉజ్వల జూనియర్ కళాశాల యాజమాన్యం మరియు ప్రిన్సిపాల్ కూచి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ర్యాంకులు సాధించిన విద్యార్థులను వారి తల్లిదండ్రులను కళాశాల ఆవరణలో ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ పట్టణ స్థాయిలో ర్యాంకులు రావడం చాలా గర్వంగా ఉందని దానికి కళాశాల అధ్యాపక బృందం యొక్క టీచింగ్ మెథడ్ మరియు సరైన ప్లానింగ్ అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ పోలా వెంకటేశం డైరెక్టర్లు రఘు వర్ధన్ రెడ్డి, అమరేందర్ రెడ్డి , ముద్ద నాగనాథ్ లెక్చరర్ గంగయ్య, సమీర్, నవాబ్, ప్రవీణ్, జీవిత, రాజులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాలలో సత్తా చాటిన గురుకుల విద్యార్థి

కల్వకుర్తి, నేటి ఫోకస్ న్యూస్ ఏప్రిల్ 12:



కల్వకుర్తి రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఊరుకొండ మండలం తిమ్మన్నపల్లి గ్రామానికి చెందిన సల్వాది భవ్య ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో సత్తా చాటింది. కల్వకుర్తి పట్టణంలోని మైనార్టీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో బైపిసి ద్వితీయ సంవత్సరం చదువుతుంది. శనివారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్ ఫలితాలలో 1000 మార్కులకు గాను 966 మార్కులు సాధించింది. దీంతో గ్రామస్తులు, కళాశాల ప్రిన్సిపాల్, లెక్చరర్స్, భవ్య ను అభినందించారు.

## ఆగని కూల్చివేతలు.. ఐలాపూర్‌లో మళ్లీ దూసుకొచ్చిన హైడ్రా బుల్డోజర్

హైదరాబాద్ సిటీబ్యూరో/అమీన్‌పూర్, ఏప్రిల్ 12 నేటి ఫోకస్ న్యూస్

పేదల ఇండ్ల కూల్చబోమని చెబుతూనే మళ్లీ హైడ్రా విధ్వంసం సృష్టించడంపై బాధితులు ఆగ్రహించారు. సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మండలం ఐలాపూర్‌లో ఆదివారం కూడా బుల్డోజర్లు దూసుకురావడంతో అధికారులపై బాధితులు దుమ్మెత్తిపోశారు. ఐలాపూర్‌లో సర్వే నంబర్లు 1నుంచి 220 వరకు ప్రభుత్వ భూమి అంటూ శనివారం 860 ఎకరాల భూమిని హైడ్రా స్వాధీనం చేసుకొని అక్కడ ఫెన్సింగ్ వేస్తున్నది. ఈక్రమంలో రెండోరోజు ఆదివారం కూడా హైడ్రా బుల్డోజర్లు పేదల ఇండ్లపైకి దూసుకెళ్లాయి. ప్రధాన రహదారిని ఆనుకొని ఉన్న 208 సర్వే నంబర్‌లోని ఓ ఇంటిని కూల్చేందుకు వచ్చిన అధికారులతో కుటుంబసభ్యులు, బంధువులు, స్థానికులు వాగ్వాదానికి దిగారు. జేసీబీ వాహనానికి అడ్డుపడ్డారు.

భవనం పైకి ఎక్కిన వ్యక్తిని పోలీసులు బలవంతంగా అదుపులోకి తీసుకున్నారు. ఆందోళన చేస్తున్న ప్రతి ఒక్కరినీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. భారీ పోలీసు బందోబస్తు మధ్య భవనాన్ని కూల్చేశారు. అన్ని అనుమతులున్నా ఎలా కూల్చేస్తారని బాధితులు అధికారులను ప్రశ్నించారు. కొన్నేండ్లుగా తాము ఈ భూమిలో పంటలను సాగు చేసుకున్నామని, 2011 నుంచి ఇల్లు నిర్మించుకొని నివాసం ఉంటున్నామని బాధితులు చెప్పారు. కానీ వారు సమాధానం చెప్పకపోవడంతో కోపంతో రగిలిపోయిన మహిళలు హైడ్రా, కాంగ్రెస్ ప్రభుత్వంపై తిట్ల వర్షం కురిపించారు. కోర్టు శనివారం ఇచ్చిన ఉత్తర్వుల్లో మరో



సర్వే నంబర్ ఉన్నదని, ఈ సర్వే నంబర్‌లో నిర్మాణాలు అక్రమంగా కట్టుకున్నారంటూ హైడ్రా సిబ్బంది వారిని అక్కడినుంచి పంపేస్తూ ఎవరైనా అటువైపు వస్తే వారిని అదుపులోకి తీసుకోవడం కనిపించింది.

పక్కింటిపై ఎగిరిపడిన శిథిలాలు

ఒకవైపు భవనం కూల్చివేత జరుగుతుండగానే మరోవైపు ఆ శిథిలాలన్నీ పక్కనే ఉన్న మరో భవనంపై ఎగిరిపడ్డాయి. దీంతో చుట్టుపక్కల వాళ్లంతా భయాందోళన చెందారు. ఎలాంటి రక్షణ చర్యలు తీసుకోకుండా హైడ్రా సిబ్బంది నిర్లక్ష్యంగా చేస్తున్న కూల్చివేతలపై స్థానికుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ఇదే సమయంలో పక్కనే ఉన్న అపార్ట్‌మెంట్‌పైకి కూల్చివేస్తున్న ఇంటి గోడ పడటంతో అపార్టుమెంట్‌లోని ప్రజలు భయంతో బయటకు పరుగులు తీశారు. స్థానికులు తీవ్రంగా వ్యతిరేకించడంతో హైడ్రా సిబ్బంది పక్క అపార్ట్‌మెంట్‌పై పడిన గోడను తీసేశారు. భవనం కూల్చే సమయంలో ఒకరిద్దరికి స్వల్పగాయాలైనా హైడ్రా అధికారులు, ఇతర శాఖల సిబ్బందికి చూపిస్తే.. అసలు ఇక్కడికి ఎందుకొచ్చారంటూ కసురుకున్నారని స్థానికులు ఆవేదనతో చెప్పారు.

కొనసాగుతున్న హైడ్రా ఫెన్సింగ్ పనులు

ఐలాపూర్‌లో ముఖీం ఫాంహౌస్‌ను పూర్తిస్థాయిలో నేలమట్టం చేసి చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. అంతేగాక 1నుంచి 220 సర్వేనంబర్ గల భూముల్లో ఖాళీగా ఉన్న స్థలాల్లో కూడా అధికారులు ఫెన్సింగ్ వేయించేలా చర్యలు తీసుకున్నారు. రెండో రోజు ఆదివారం ఉదయం నుంచే హైడ్రా అధికారులు, పోలీసులు, హైడ్రా సిబ్బంది ఐలాపూర్‌లో హడావుడిగా కనిపించారు. ఐలాపూర్ సహా చుట్టుపక్కల ఉన్న తండాల్లో హైడ్రా, పోలీసుల వాహనాల సైరన్లతో స్థానికులు ఎప్పుడేం జరుగుతుందోనని బిక్కుబిక్కుమంటూ కనిపించారు.

తాతల కాలం నుంచి ఉంటున్నం

మా తాతల కాలం నుంచి ఈ జాగలో పంటలు సాగుచేస్తున్నం. జాగ పత్రాలు అన్నీ ఉన్నా .. ఇంటిని కూల్చివేయడం ఏమిటి? ఇంటిని కూల్చివేస్తే ఎక్కడికి పోవాలే. –సత్యనారాయణ, మంజుల దంపతులు, ఐలాపూర్

పన్ను కట్టించుకున్నరు

పదేండ్లుగా ఇంటి పన్ను చెల్లిస్తున్నం. కరెంటు బిల్లు కడుతున్నం. రెవెన్యూ అనుమతులు ఉన్నాయి. అయినా అధికారులు మా ఇంటిని కూల్చివేశారు. ఇదెక్కడి న్యాయం? ప్రభుత్వం నిరుపేదలకు తీవ్ర అన్యాయం చేస్తున్నది.